www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 09 | నవంబర్ | 2025 | పేజీలు: 08




# ప్రజల ఆస్థి... పరిరక్షించుకుందాం

## ఎల్ఐసి పరిరక్షణకు ఏజెంట్ల కృషి

## సిఐటియు జాతీయ కోశాధికారి కామ్రేడ్ ఎం సాయిబాబు



7

# మత్స్యకార సంఘాల ఆర్థిక పురోభివృద్ధికి కృషి



## చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**మొయినాబాద్, అక్షిత ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని మత్స్యకార సంఘాలు మరింత ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అభిలాషించారు. శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామంలోని చెరువు వద్ద మత్స్యకార సంఘానికి జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ద్వారా చేపలు పట్టడానికి అవసరమయ్యే పడవలను అందించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గత 20, 30 ఏళ్ల క్రితం మత్స్యకార సంఘాలు లాభాల బాటలో ప్రయాణించాయని, ప్రస్తుతం మన రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తి లేని కారణంగా ఇతర రాష్ట్రాల నుండి చేప పిల్లలను తెచ్చి ఇక్కడ పెంచడం ఆర్థికంగా భారం అవుతుందని, అందువల్ల మత్స్యకార సంఘాలు లాభాలు ఎక్కువగా అర్జించడం లేదని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో కూడా చేప పిల్లల ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అదేవిధంగా మత్స్యకార సంఘాలకు అవసరమయ్యే విధంగా ప్రస్తుత చట్టాలను మార్చి మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల ..మిగతా 2లో



# పది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

## కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థినిలకు సూచించారు. శనివారం భూత్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఇందుకుగాను రెగ్యులర్ గా పాఠశాలకు హాజరుకావాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడి పాఠ్యాంశాల బోధన, ప్రత్యేక తరగతులు, మెనూ, మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా ..మిగతా 2లో

# విప్లవోద్యమ చుక్కాని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి

## సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్ కుమార్

**నకిరేకల్, అక్షిత ప్రతినిధి :** ప్రతిఘటన పోరాట నిర్మాత, భారత విప్లవోద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని కామ్రేడ్ యానాల మల్లారెడ్డి స్మారక భవన్లో శనివారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సాగర్ అధ్యక్షతన జరిగింది. సభకు ముందుగా నకిరేకల్ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సభకు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ..మిగతా 2లో




# కేంద్రాలకు వచ్చే రైతులకు సహకరించాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ అన్నారు. శనివారం కొత్తకోటలోని పాక్స్ వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు ..మిగతా 2లో



## మత్స్యకార సంఘాల ఆర్థిక పురోభివృద్ధికి కృషి



**మొదటి పేజీ తరువాయి...**
మాజీ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా నాయకులకు గున్నాల గోపాల్ రెడ్డి, యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, మత్స్య సహకార సంఘం నాయకులు శ్రీరాములు ముదిరాజ్ , బిజెపి నాయకులు గరుగు రాజు, ముదిరాజ్మ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం తరఫున తమకు ఉచితంగా బోట్లను అందించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



**మొదటి పేజీ తరువాయి...**
అడిగారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్యం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. వంట శాలలో విద్యార్థినులకు వండిన ఆహారంను పరిశీలించారు. విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ కిషన్, తదితరులు ఉన్నారు

## కేంద్రాలకు వచ్చే రైతులకు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి...**




దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలియజేశారు. వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం చేసి కేటాయించిన మిల్లుకు తరలించాలని సూచించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్ మోహన్ ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విప్లవోద్యమ చుక్కాని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**
ఎం.డేవిడ్ కుమార్ ముఖ్యవక్తగా హాజరై మాట్లాడుతూ భారత విప్లవొద్యమానికి చంద్ర పుల్లారెడ్డి దిశ, దశను నిర్దేశించిన విప్లవ చుక్కాని అని, ఇంజనీరింగ్ విద్యను మధ్యలోనే వదిలేసి విప్లవొద్యమంలో చేరి, అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం తపించి, రివిజనిజానికి, నయా రివిజానిజానికి వ్యతిరేకం గా పోరాడిన విప్లవ సిద్ధాంత కర్త చంద్ర పుల్లారెడ్డి అని కొనియాడారు.అడివిలో అడుగు బెట్టి గోదావరి ప్రాంతంలో పార్టీని విస్తపింప చేసి, ఆదివాసిలకు అండగా నిలిచారని,వేలాది ఎకరాలు భూమిని పంచి పెట్టి 14 రాష్ట్రాలలో విప్లవొద్యమాన్ని నిర్మించాడన్నారు.పొట్ల రామనర్సయ్య,నీలం రామచంద్రయ్య,బత్తుల వెంకటేశ్వర్ రావుల నుండి మొదలు బూటకపు ఎన్కౌంటర్ లలో అమరులైన కామ్రేడ్ లింగన్న, బాటన్న, మారోజు వీరన్న, దొరన్న, కృష్ణారెడ్డి, శంకరన్న, రంగవల్లి,పజ్జూరు కృష్ణారెడ్డిలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యానాల మల్లారెడ్డి, విక్రమ్,చంద్రారెడ్డి, జెన్ను, పలస భిక్షం,బూరుగు అంజన్న, గడ్డం అమృతరెడ్డి, పిడమర్తి వెంకన్న, అలుగుబెల్లి, కాకి లక్ష్మారెడ్డి, యానాల వీరారెడ్డి లాంటి ఎంతోమంది విప్లవకారులు పిడిత ప్రజల కోసం జీవితాంతం పోరాడి అమరులయ్యారని గుర్తు చేశారు. వారు దోపిడీ,పీడన, అసమానతలు రద్దు కావాలని కోరుకొని, నూతన సమాజం కోసం కలలు కన్నారన్నారు. వారి ఆశయ సాధనలో అశేష ప్రజానీకాన్ని పోరాటం వైపు మళ్లించాలని అన్నారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా




వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ ఫాసిస్ట్ పాలనను వేగవంతం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ను అందలం ఎక్కిస్తుందని,కార్పొరేట్ అభివృద్ధే దేశ అభివృద్ధిగా ప్రచారం చేస్తుందని,దేశ సంపదను అదాని, అంబానీలకు కట్టబేడుతుందని, అడవి సంపదను కొల్లగొట్టడానికి ఆఫరేషన్ కాగార్ పేరుతో ఆదివాసులను,మావోయిస్టులను హత్యలు చేస్తుందని ఆరోపించారు.రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదన్నారు.రైతు పంటను కొనుగోలు చేయడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోందన్నారు. అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన విప్లవ పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, బొమ్మిడి నగేష్,కునుకుంట్ల సైదులు, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు గజ్జి రవి, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బి.విచారి, ఐఎఫ్ టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి శంకర్, మామిడి ఎల్లయ్య, అంబటి నర్సయ్య, బీరెడ్డి సత్తిరెడ్డి, సిలువరు జానయ్య, వేముల శంకర్, రావుల లింగయ్య, పిఓడబ్ల్యూ నాయకులు గజ్జి లక్ష్మి, పి.డి.ఎస్.యూ నాయకులు లోకేష్,బొంగరాల నర్సింహా, చెరుకు సైదులు, కుంభం వెంకటేశ్వర్లు, అంబటి వెంకన్న, ప్రభాకర్, చైతన్య, యశోద, పార్వతమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విక్రయ కేంద్రాల్లోనే మద్దతు ధర కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** రైతులు పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పర్వతగిరి మండలం మాల్యా తండా, ఏనుగల్లు, చౌటపల్లి గ్రామాల్లో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





మాట్లాడుతూ రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలు ఆదివారంలోగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ రైతులను కోరారు. వ్యవసాయ అధికారులు పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు వదలకుండా అర్హులైన రైతులందరి నష్ట వివరాలు రేపు సాయంత్రం లోగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఐకెపి సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**వరి,పత్తి,మిర్చి ఇతర**

**వాణిజ్య పంటలు కోల్పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి**

**రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**




**సూర్యాపేట, అక్షిత బ్యూరో:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి,ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యాన్ని కాంట వేసి,లిఫ్ట్ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలాలపాటు వ్యవసాయం చేసి ఐకెపి కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి లిఫ్ట్ చేసి,రైతాంగానికి వెంటనే బిల్లులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఐకెపి కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్నా నేటి వరకు కాంటాలు వెయ్యలేదన్నారు.ప్రభుత్వం తక్షణమే ఐకెపి కేంద్రాలకు లారీలను సరఫరా చేసి వచ్చిన ధాన్యాన్ని వచ్చినవి వచ్చినట్టుగా కాంటాలు వేసి మిల్లులకు తరలించాలన్నారు. ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో వరి,పత్తి,మిర్చి, మొక్కజొన్న ఇతర వాణిజ్య పంటలతో పాటు కూరగాయ పంటలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలని,పత్తి పంటకు ఎకరాకు రూ.50 వేలు,ఇతర వాణిజ్య పంటలకు రూ.70 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగానికి సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

అలాగే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్ షిపులును వెంటనే విడుదల చేయాలని కోరారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫీజు రియం బర్స్మెంట్,స్కాలర్ షిపులును మరింత పారదర్శకంగా అమలు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారని గుర్తు చేశారు.కానీ, ఇప్పటివరకు వీటిని చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగు తుందని విమర్శించారు.పెండింగ్ బకాయిలను చెల్లించి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ పేద విద్యార్థులకు చదువు ఆటంకం కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 1800 ప్రైవేట్ కాలేజీలలో చదివే 14 లక్షల మంది విద్యార్థులకు 8,042 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్, రూ.1924 కోట్లు స్కాలర్ షిపులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా మొత్తం రూ. 9,966 కోట్లు పెండింగ్ పెట్టిందని, వీటిని వెంటనే విడుదల చేయాలన్నారు.

ఇప్పటివరకు ప్రభుత్వం కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు.వీటి విడుదల కోసం గత 20 రోజులుగా విద్యార్థి సంఘాలు, యాజమాన్యాలు ఆందోళన చేస్తున్నాయన్నారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మిగతా రూ.900 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవుపల్లి గ్రామంలో గల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మైలార్దేవ్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నేతల సమక్షంలోకేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ, టి ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, పి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మసున వెంకటేష్, గట్టయ్య, బొల్లా వెంకటేష్, ఓం ప్రకాష్, కొండల్, కాశి గారి యాదగిరి, లక్ష్మారెడ్డి, సుధాకర్, అనిల్, కృష్ణ,సాయి రెడ్డి, పూల వెంకటేష్, ఉదయ్, ఎల్లప్ప, జగదీష్, స్వామి గౌడ్, బండారి యాదగిరి,నరసింహ యాదవ్, రవీందర్ ముదిరాజ్, రాజిరెడ్డి, శ్రీశైలం, మతిన్, శాకత్, హర్షద్, శరణమ్మ, వజ్రమ్మ, శాంత, మణెమ్మ, పుష్పమ్మ, సుగుణ, గంగ పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పాత పంచాయతీ కాంప్లెక్స్

**గత ప్రభుత్వ హయాంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం**

**ఎవరికి కేటాయించక నిరుపయోగంగా మారిన వైనం**

**పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలు**



**సూర్యాపేట, అక్షిత బ్యూరో:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ నడిబొడ్డులో ఉన్న పాత గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ పట్టించు కునేవారు లేక పిచ్చి మొక్కలు మొలచి, రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నో దశాబ్దాలపాటు ఎందరో సర్పంచులు పరిపాలన చేసిన చరిత్ర పాత గ్రామపంచాయతీ ఆఫీస్ ఉందని, దాని వెనుక ఖాళీ స్థలంలో గత ప్రభుత్వం రేకుల షెడ్లు వేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించిందని,కానీ, నేటికీ వాటిని ఎవరికీ కేటాయించపోవడంతో ఎలాంటి వ్యాపారాలు జరగక సంవత్సరాల తరబడి నిరుపయోగంగా ఉండి,పిచ్చి మొక్కలు మొలిచాయని, ఇదే అదునుగా చేసుకుని కొందరు అసంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చుకున్నారని వాపోతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారాస్తులకు కేటాయించి ఉపయోగంలోకి తేవాలని కోరుతున్నారు. అలాగే ఈ స్థలంలో 16,17 వార్డుల అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని, దీనికోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకుల రాము,వార్డు ప్రజలు వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ తోడులేకుంటే ముస్లింలకు మనుగడ లేదు

**బి ఆర్ ఎస్.**



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:**కాంగ్రెసు కు మజ్లిస్ లేకపోతే కాంగ్రెస్ మనుగడ్ లేదని బి ఆర్ ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెసు తోడులేకుంటే ముస్లింలకు మనుగడ లేదని అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న కాంగ్రెసు నాయకులపై మైనారిటీలలో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోందని మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీనేతలు ఆరోపించారు. తమ గౌరవాన్ని తాకేలా మాట్లాడిన ఈ నాయకులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు జూబిలీ హిల్స్ ఉప ఎన్నికలలో మూకుమ్మడిగా కార్ గుర్తుకు ఓటు వేసి కాంగ్రెసుకు డిపాజిట్ కూడా దక్కకుండా చేస్తామని మైనారిటీ ప్రజలు స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమ పథకాలను నిలిపేస్తామని, రేషన్ కార్డులను ఇవ్వమని బెదిరింపులకు లోబడే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. “సంక్షేమ పథకాల కోసం ఖర్చు అవుతున్నది ఎవడబ్బ సొమ్మన్నా?” అని ప్రజలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఉప ఎన్నికలలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి కార్ గుర్తుకు ఓటుల వర్షం కురిపించి, బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ను అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు శపథం చేశారు.శనివారం ప్రచారంలో పాల్గొన్న పార్టీ నాయకులు మరియు బూత్ టీంలు అందె లక్ష్మణ్ రావు, మాజీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్, ముషీరాబాద్ వెంకటేశ్, శ్రీనివాస్, మల్లికార్జున్, రవికుమార్, ఫయాజ్, విగ్నేష్, ప్రేమ్ షా, బి. కిరణ్ కుమార్, మణికొండ యాలాల కిరణ్, ఎం. బాబురావు, వాసవి, పుష్ప, రాధిక, జ్యోతి, ప్రభు సా తదితరులు మాగంటి సునీతా గోపినాథ్ విజయం కోసం ప్రబలంగా ప్రచారం నిర్వహించారు.

# కొమురవెల్లి లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండల కేంద్రంలో, కొమురవెల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారంతెలంగాణ రథసారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో వారి పేరు మీద పూజలు చేయించి అనంతరం గోపురం వద్ద కేక్ కట్ చేయడం. ఈ కార్యక్రమంలో మేరుగు కృష్ణ, లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, కాయిత శ్రీనాథ్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, సార్ల లింగం, బొచ్చు ఎల్లయ్య,బత్తిని నర్సింహులు, సానాది భాస్కర్, ఏర్పుల కృష్ణ, జంగని రవి, శెట్టిపల్లి విజేందర్, పంజాల మల్లేశం, స్వాములపల్లి రమేష్, బుడిగి



అశోక్, ఏర్పుల రాజు, వంగ ప్రసాద్ రెడ్డి, ఉప్పల వంశీ, యేనిశెట్టి కిరణ్, కొయ్యడ ప్రశాంత్, సాయికృష్ణ , మల్లం బాలయ్య, జనగామ శ్రీకాంత్, దొడ్ల విష్ణుమూర్తి, పబ్భోజు రాములు చారి, ఎక్కలదేవి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, చింతల పర్శారాములు, దండు రమేష్, ఈగ కనకయ్య, బుడిగే ఐలేని, పొన్నం శేఖర్ మరియు చింతల రమేష్ పాల్గొన్నారు. అనంతరం చింతల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడపకు



సంక్షేమ పథకాలు అందించిన మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, భగవంతుడు వారికి గట్టి బలం, సంకల్పం అందించి రాష్ట్రానికి మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం ఇవ్వాలన్నారు.

### తైక్వాండోలో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను అభినందించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఈ నెల 5న నల్గొండలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి, ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విన్నర్స్ వరల్డ్ తైక్వాండో మిర్యాలగూడ బ్రాంచ్ కి చెందిన విద్యార్థులను ఆదివారం డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు సన్మానించి అభినందిస్తూ చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు విన్నర్ వరల్డ్ తైక్వాండో అకాడమీని అభినందిస్తు ఇంకా ఎంతో మంది క్రీడాకారులను జాతీయ స్థాయి కి పంపించి మిర్యాలగూడ పేరు జాతీయ స్థాయిలో వినిపించేలా చేయాలనీ కోరారు. కార్యక్రమంలో కోచ్ పవన్, నల్లపరాజు జానీ, విశ్వ స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో
# ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్

**ముఖ్యఅతిగా హాజరైన ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి**






**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నారా యణ పాఠశాల కాజీపేట బ్రాంచ్‌లో వరంగల్ జోనల్ స్థాయిలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా వరంగల్ జోనల్ డీజీఎం రిజ్వానా ఇమ్రాన్, హన్మకొండ ఎంఈఓ నెహ్రూ నాయక్ హాజరయ్యారు.రిజ్వానా ఇమ్రాన్ మాట్లాడుతూ ఃక్రీడలు కేవలం శారీరక బలానికే కాదు, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయ కత్వ లక్షణాలు, సమయస్ఫూర్తి వంటి విలువలను నేర్పుతాయి. క్రీడలు మనల్ని ఆరోగ్యంగా ఉంచి, ఒత్తిడిని తగ్గించి మానసిక దృఢత్వాన్ని పెంచుతాయి. గెలుపు-ఓటములు సహజం, కానీ ఓడిన వ్వుడు నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయత్నించడం నిజమైన క్రీడాస్ఫూర్తి అని అన్నారు.ఎంఈఓ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ నేటి యువత క్రీడ ల్లో రాణించడం అత్యంత అవసరం. క్రీడలలో పాల్గొనడం ద్వారా భారతదేశం క్రీడా రంగంలో ఎదగడానికి మార్గం సుగమం ముఖ్య అవుతుంది. పాల్గొనే ప్రతి విద్యార్థి క్రీడాస్ఫూర్తితో ఆడాలి అని సూచించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన కాజీపేట ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి కాలంలో చదువు ఒక్కటే సరిపోదు. క్రీడలు కూడా సమాన ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. ఇటీవల మహిళల క్రికెట్ ప్రపంచ కప్ మనకు స్ఫూర్తి. విద్యార్థులు అకడమిక్స్‌తో పాటు క్రీడల్లోనూ రాణిం చాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను చెడు వ్యసనాల నుండి దూరంగా ఉంచి, వారి ఆసక్తిని గుర్తించి ప్రోత్సహిం చాలి అని సూచిం చారు.తరువాత విజేతలకు ఏసీపీ పి. ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల ప్రిన్సి పాల్స్ తేజవత్ అనిత, అలేఖ్య, ఫర్హానా, మమత, జోనల్ కోఆర్డినేటర్లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, అకడమిక్, సాఫ్ట్ స్కిల్ ఉపాధ్యాయులు వీణా కుమారి, సాయిచరణ్, పీఈటీలు ఘనశ్యామ్, మహేష్, కంప్యూటర్ ఆపరేటర్ హ్యారీ రాజన్, అకౌంటెంట్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామలింగేశ్వర స్వామి దేవాలయం (కొత్త రాయపర్తి)లో సీఎం రేవంత్ రెడ్డి తన జీవితంలో నిరంతర విజయాలు సాధిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం చేశారు. అభివృద్ధి సంక్షేమాలతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం రేవంత్ వందేళ్ల వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్ టీపీసీసీ మాజీ సెక్రటరీ బిళ్ళ సుధీర్ రెడ్డి మండల ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలకు సింగరేణి సంస్థ వితరణ




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సింగరేణి సత్తుపల్లి ఏరియాకి ప్రప్రథమంగా ఎంపికైన జనరల్ మేనేజర్ చింతా.శ్రీనివాస్, ఏ.జి.ఎం నరసింహారావు ఆధ్వర్యంలో కిష్టారం ప్రాథమిక పాఠశాల,కిష్టారం ఎస్. సి కాలనీ పాఠశాల, అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 135 మంది విద్యార్థులకు సుమారు 1,86,000 రూపాయలు విలువగల వ్రాత పుస్తకాలు,స్కూల్ బ్యాగులు, షూ,బెల్ట్, టై, సాక్సులు మొదలైనవి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా జి.ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యకు దోహదపడే కార్యక్రమాలు నిర్వహించడంలో తన వంతు సహాయం అందజేస్తానని ప్రభావిత ప్రాంతం విద్యార్థిని విద్యార్థులు సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు వినియోగించుకొని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాస్,మాధవి, భాస్కరరావు గ్రామ పెద్దలు నరుకుల్ల రవి, గుడ్లూరి జనార్ధన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ గిరి ప్రసాద్ ఆకస్మిక మరణం

**పటాన్‌చెరు జర్నలిస్టుల్లో తీవ్ర దిగ్భ్రాంతి**

**కన్నీరు మున్నీరు అయిన మీడియా వర్గాలు**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో సీనియర్ జర్నలిస్ట్, హెచ్ఎంటీవీ రిపోర్టర్ గిరి ప్రసాద్ గుండెపోటుతో శనివారం తెల్లవారు జామున మృతి చెందారు.కర్నూలుకు చెందిన ఆయన గత 25 సంవత్సరాలుగా పటాన్‌చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుగా సేవలందిస్తూ,స్థానిక ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి విశ్వసనీయతను సంపాదించారు.ఇటీవలే ఆయన తల్లి మరణించగా,ఆ మరణానికి 20 రోజులు కూడా పూర్తికాకముందే గిరి ప్రసాద్ కన్నుమూయడం జర్నలిస్టు వర్గాలను తీవ్రంగా కలచివేసింది. తల్లి మరణం తరువాత తీవ్ర మనోవేదనలో ఉన్న ఆయన నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం.శనివారం ఉదయం సహచరులు తలుపు తట్టినా స్పందన రాకపోవడంతో తలుపు తెరిచి చూడగా ఆయన విగతజీవిగా కనిపించారు.గిరి ప్రసాద్ ఆకస్మిక మరణం పటాన్‌చెరు మీడియా వర్గాలను శోకసంద్రంలో ముంచేసింది. పలువురు జర్నలిస్టులు కన్నీరు మున్నీరు అయ్యారు.ఆయన మరణం జర్నలిస్టులకు తీరని లోటని,ఆయన నిబద్ధత,సేవా భావం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని సహచరులు పేర్కొన్నారు.తన స్వగ్రామమైన కర్నూలుకు గిరి ప్రసాద్ భౌతిక కాయాన్ని తరలిస్తున్నారు. ఆదివారం ఉదయం తెల్లవారుజామున అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు**

**భారీ స్థాయిలో రక్తదానం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**





**మహబూబ్ నగర్ , అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణుల సమన్వయంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్. పి. వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ "ప్రజల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం ప్రజాసేవలో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, పేద, మధ్యతరగతి మరియు బలహీన వర్గాల సంక్షేమం, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నాయి" అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాములు యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, సిజే బెనహర్, ఏర్పుల నాగరాజు, నాయకులు తిరుమల వెంకటేష్, రామకృష్ణ, చెన్నయ్య , చంద్రమౌళి, యాదిరెడ్డి, కిషన్ నాయక్, ఖాజా, చందు యాదవ్, కుమార్, దోమ పరమేష్, గోవింద్ యాదవ్, అలీం, వర్ద రవి, పాతూరి రమేష్, జె.వెంకటయ్య, శ్యాం, కలీం తదితరులు పాల్గొన్నారు.

# హర్మన్‌ప్రీత్ కౌర్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్న ఓమాక్స్..



**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి:** సమాజ అభివృద్ధి, ఆర్థిక అవకాశాలు మరియు దేశ నిర్మాణంలో క్రీడలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కీలక పాత్రపై తన నమ్మకాన్ని ప్రతిబింబిస్తూ, ఓమాక్స్ భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను తన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించింది. ఇది కేవలం సాంప్రదాయ సెలబ్రిటీల ఒప్పందం కాదు, నాయకత్వం, పట్టుదల, ప్రతిభ సరైన వేదికతో సంతృప్తికంమైన కెరీర్‌ను సాధించగలదనే నమ్మకాన్ని ప్రదర్శిస్తుంది.హర్మన్‌ప్రీత్ ఒమాక్స్ భాగస్వామ్యం క్రీడలకు సహాయక మౌలిక సదుపాయాలను నిర్మించాలనే వారి లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది, తద్వారా అథ్లెట్లు అభివృద్ధి చెందుతూనే ఉంటారు. గత సంవత్సరం, ఒమాక్స్ క్రీడలు, విశ్రాంతి, సంస్కృతికి ఒక-స్టాప్ గమ్యస్థానం అయిన ఒమాక్స్ స్టేట్‌ను ప్రారంభించింది. ఈ సంవత్సరం, హర్మన్‌ప్రీత్ సింగ్‌తో వారి భాగస్వామ్యం ప్రతిభను పెంపొందించడానికి , బలమైన సౌకర్యాలు కార్యక్రమాల ద్వారా వారిని కెరీర్‌లకు సిద్ధం చేయడానికి వారి నిబద్ధతను ప్రదర్శిస్తుంది. భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం ద్వారా చరిత్ర సృష్టించినందున, ఈ విజయాన్ని జరుపుకోవడానికి, క్రీడకు మద్దతు ఇవ్వడానికి ఒమాక్స్ మొత్తం దేశంతో నిలుస్తుంది.

దీనికి సంబంధించి హర్మన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, “నేను పంజాబ్ నుండి వచ్చాను, కాబట్టి ఇక్కడి ప్రజలతో మరియు ప్రదేశాలతో నాకు ఎల్లప్పుడూ లోతైన సంబంధం ఉంది. పంజాబ్‌లో ఒమాక్స్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి నాకు ప్రజలకు, ముఖ్యంగా యువతరానికి ఆశను కలిగిస్తుంది. పంజాబ్‌కు మించి, ఢిల్లీలోని ఒమాక్స్ ఎస్టేట్ వంటి ప్రాజెక్టులు మెరుగైన మౌలిక సదుపాయాలు క్రీడలను ఎలా ప్రోత్సహిస్తాయో , ప్రతిభ వృద్ధి చెందడానికి వేదికలను ఎలా అందిస్తుందో ప్రదర్శిస్తాయి. ఒమాక్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నందుకు నేను గర్వపడుతున్నాను. నేను ఈ కంపెనీకి మద్దతు ఇస్తున్నాను. యువతకు సాధికారత కల్పించడం, సంఘాలను బలోపేతం చేయడం యువత కలలు కనే వారి కలలను సాధించగలిగేలా మౌలిక సదుపాయాలను నిర్మించడంలో నేను నమ్ముతాను.ఓమాక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మోహిత్ గోయల్ మాట్లాడుతూ, “హర్మన్‌ప్రీత్ సింగ్‌ను మేము ఒమాక్స్ కుటుంబానికి స్వాగతిస్తున్నాము. అతని నాయకత్వం, అంకితభావం మరియు స్ఫూర్తిదాయక సామర్థ్యాలు ఒమాక్స్ వృద్ధికి నిబద్ధతతో సరిపోతాయి. ఈ భాగస్వామ్యం క్రీడలను ప్రోత్సహించే వేదికలను నిర్మించడం, క్రీడలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం మరియు స్థానిక సమాజాలను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. 140 సంవత్సరాలకు పైగా తర్వాత దేశ రాజధానిలో కొత్త అంతర్జాతీయ-ప్రామాణిక క్రికెట్ స్టేడియంను అందించడం మా దార్శనికతకు అపూర్వమైన ఫలితం, ఇది నగరానికి భారతీయ క్రీడలకు ఒక ప్రధాన మైలురాయి.ద్వారకలోని ఓమాక్స్ ఎస్టేట్, ఓమాక్స్ న్యూ చండీగఢ్, చాందినీ చౌక్‌లోని ఓమాక్స్ చౌక్ మరియు పిపిపి మరియు ఉమ్మడి అభివృద్ధి నమూనాలపై దృష్టి సారించిన బి-టుగెదర్ వంటి కొత్త వెంచర్ వంటి దాని ల్యాండ్‌మార్క్ ప్రాజెక్టులలో ఒమాక్స్ సమగ్ర అభివృద్ధిని కొనసాగిస్తోంది. ఈ ప్రాజెక్టులు జీవనశైలి, వాణిజ్యం , కమ్యూనిటీ అనుభవాల సజావుగా మిశ్రమాన్ని అందిస్తాయి. ప్రతి ప్రాజెక్ట్ స్థానిక అభివృద్ధి మరియు సాంస్కృతిక నిశ్చితార్థాన్ని పెంపొందించే ప్రదేశాలను సృష్టించే ఒమాక్స్ తత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఒమాక్స్ ఎస్టేట్ పట్టణ మౌలిక సదుపాయాలతో కలిపి ఉల్లాసభరితమైన అభివృద్ధిని ప్రదర్శిస్తుంది. ఒమాక్స్ న్యూ చండీగఢ్ అనేది ఆధునిక సమాజ జీవనాన్ని ప్రోత్సహించే ఒక నమూనా టౌన్‌షిప్. ఒమాక్స్ చౌక్ ఢిల్లీలోని అత్యంత ప్రతిష్టాత్మక మార్కెట్లలో ఒకదానిలో ప్రపంచ స్థాయి సౌకర్యాలను పరిచయం చేస్తుంది. మరియు బి-టుగెదర్ అనేది ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల మధ్య సహకారానికి ఒక భవిష్యత్తు-దృష్టి విధానం.

ఈ ప్రాజెక్టులన్నీ భారతదేశంలో సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక పురోగతిని నడిపించే ప్రదేశాలను సృష్టించడంలో ఒమాక్స్ యొక్క నిబద్ధతను ఉదహరిస్తాయి.

ఒమాక్స్ హర్మన్‌ప్రీత్ కౌర్ మధ్య ఈ సహకారంలో అథ్లెట్ అభివృద్ధి కార్యక్రమాలు, అట్టడుగు వర్గాలకు చేరువ కావడం, కమ్యూనిటీ ఈవెంట్‌లు మరియు అవగాహన ప్రచారాలు ఉన్నాయి, ఇవి క్రీడలను సాధికారత సాధనంగా మరియు ఆచరణీయమైన కెరీర్‌గా ప్రోత్సహిస్తాయి. మహిళల సాధికారత మరియు క్రీడలలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచడం, యువతులు తమ లక్ష్యాలను నమ్మకంగా కొనసాగించడానికి ప్రేరణ ఇవ్వడంపై దృష్టి ఉంటుంది.

ఈ భాగస్వామ్యం క్రీడలు, విశ్రాంతి మరియు జీవనోపాధి అవకాశాలను కలుపుకొని మిశ్రమ వినియోగ అభివృద్ధిని సృష్టించడానికి ఒమాక్స్ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళుతుంది, మెరుగైన క్రీడా సౌకర్యాల ప్రయోజనాలు ఉన్నత క్రీడాకారులకు మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి విస్తరిస్తాయని తెలిపారు.


# సాతానిగూడెంలో సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

**ఇల్లందు/అక్షిత న్యూస్** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల కాంగ్రెస్ కమిటీ ఈ సందర్భంగా వారు గ్రామ కూడలిలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేసినారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోమండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆనాడు కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువస్తే ఈరోజు కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని పిసిసి ప్రెసిడెంట్ గా పగ్గాలు చేపట్టి అనతి కాలంలోనే టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అధికారంలోకి తీసుకువచ్చి ప్రజాపాలన చేపట్టి ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఆరు గ్యారెంటీలు



నెరవేరుస్తూ పరిపాలిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ జన్మదినం సందర్భంగా వారికి మండల కాంగ్రెస్ కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి మరెన్నో జన్మదిన కార్యక్రమాలు జరుపుకోవాలని వచ్చే పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు కీసర నరసింహారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్ల వేణు మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు భావు సింగ్ మండల మహిళా అధ్యక్షురాలు అనురాధ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వరి కోళ్లు సైదులు మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నరసయ్య మాజీ సర్పంచ్ కోడం సులోచన నాయకులు సత్తి వీరబాబు స్వామి, బాబు నాయక్ సంద్ర వెంకటయ్య సుర నాగేశ్వరావు శ్రీనివాస్ ప్రభుదాసు దిండిగాల శబరినాథ్ ఎరుకల రమేష్ రెడ్యా యాలమద్ది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గం శనివారం నాడు శ్రీ శివ మార్కండేయ దేవాలయం, అయ్యప్ప కొండ, మహబూబ్ నగర్ యందు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దేవులపల్లి రాజేశ్వర్ పద్మశాలి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకటించారు. గత కార్యవర్గం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్నందున కొత్త కార్యవర్గంను తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సభ్యులు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి తెలిపారు. అధ్యక్షులు కెంచే సుభాష్ చంద్ర , అసోసియేట్ ప్రెసిడెంట్ డా ధర్మపురి సునీల్ ,వన్నెల శ్రీనివాస్ కుమార్ , ఉపాధ్యక్షులు వస్త్రాల ఆంజనేయులు, మాకం శ్యాంసుందర్, పల్లటీ రఘురాములు ,డాక్టర్ సంతోషిని , ప్రధాన కార్యదర్శి కుకుడాల బాలకృష్ణ, ఆర్గనైజేషనల్ కార్యదర్శి మేకల సూర్యనారాయణ , సహాయక కార్యదర్శి బేతి శ్రీపాదరావు, కెంచే ప్రభాకర్ జన్ను వెంకట స్వామి, పగడాకుల సంయుక్త కోశాధికారి కడదాసు శ్రీనివాసులు ఎన్నికైన కార్యవర్గం మూడు సంవత్సరాలు పనిచేస్తుందని తెలిపినారు.

# మైనర్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

### ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య




**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** నారాయణపేట జిల్లా కేంద్రంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య తల్లిదండ్రులు,మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ ఐ మాటాడుతూ...తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ పిల్లల చేత వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని తెలిపారు.వారు అవగాహనలేమితో డ్రైవింగ్ చేసి ఇతరులకు కూడా ఇబ్బందులు కలిగించి రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని మళ్లీ రిపీట్ అయితే వాహనాలను సీజ్ చేస్తూ తల్లిదండ్రులను చట్ట ప్రకారం జైలుకు పంపించడం జరుగుతుందని సూచించారు.అలాగే, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీసులు ఇలాంటి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా రేవంత్ జన్మదిన వేడుకలు



నారాయణపేట, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నారాయణ పేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి.వేణుగోపాల్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని,పాలమూరు జిల్లా ముద్దు బిడ్డగా ముఖ్యమంత్రి హోదాలో నారాయణపేట ప్రజల చిరకాల కోరికయినటు వంటి 'పేట' కొడంగల్ ఎత్తిపోతల నిర్మాణం మరియు రైల్వే లైన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. వారి జన్మదినం సందర్భంగా పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్టీవో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిమూద్ ఖురేషి,మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు రహమాన్ చాంద్,పోర్ల మైనొద్దీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్వ మనోజ్,అఖిల్ రెడ్డి,కార్తీక్, పల్లా అనిల్,బండి అనంద్,సిద్దన్ లక్ష్మణ్, జనార్దన్,బస్సప్ప, రామ్ గోపాల్,జనార్దన్ గౌడ్,అఖిల్,రవి గౌడ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రానికి పరిమితమైన యువజన ఉత్సవాలు

## గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి , మెట్టు శ్రవణ్ మండల కార్యదర్శి




రామన్నపేట అక్షిత ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్న యువజన ఉత్సవాలను ఒక జిల్లా కేంద్రానికే పరి మితం కాకుండా మండ లాల వారీగా గ్రామాల వారిగా నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, మండల కార్యదర్శి గడ్డం వెంకటేష్, మెట్టు శ్రవణ్ డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు శానగొండ రాము అధ్యక్షతన జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువజన ఉత్సవాల పేరుతోటి నిధులు కేటాయించి కేవలం జిల్లా కేంద్రంలో నిర్వహించడం గ్రామాలలో ఉన్నటువంటి నైపుణ్యం కలిగిన క్రీడాకారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని. గ్రామాలలో ఉన్నటువంటి క్రీడా కారుల నైపుణ్యాన్ని వెలికి తీయాలంటే మండల కేంద్రాలలో గ్రామీణ స్థాయిలో యువజన ఉత్సవాలు జరపాలని వారు సూచించారు. యువజన ఉత్సవాలకు బడ్జెట్ కేటాయింపులో గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లాలని వారు అన్నారు. ఒక జిల్లా కేంద్రంలోని యువజన ఉత్సవాలు నిర్వహించడం వల్ల జిల్లా కేంద్రం వరకే పరిమితం అవుతుంది తప్ప గ్రామీణ స్థాయి వరకు వెళ్లే అవకాశం లేదని వారన్నారు. యువజన ఉత్సవా లను కనీసం ప్రచారం చేయకుండా నిర్వహించడం అనేది దేనికి సంకేతం అని వారు అన్నారు. యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో గ్రామాలలో ఉన్న యువజన సంఘాలకు సమాచారం అందజేస్తే గ్రామీణ స్థాయి క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్వహించవలసిన అవసరం ఉందని వారు అన్నారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులు బొడిగే వెంకటేష్,రాన్నపేట మండల నాయకులు గుండాల అనిల్, తాటిపాముల నవీన్,ఎర్ర భిక్షపతి, మేడి మహేష్ ,కొమ్ము నరేష్,గట్టు జ్యోతిబసు,కొమ్ము నరేష్, కునురు నరేష్,మచ్చ నరేష్ సైదులు,గట్టు. సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి




ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ సంబరాలు

వరంగల్, అక్షిత బ్యూరో: జర్నలిస్టు సమస్య లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు,టీడబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ డిమాండ్ చేశారు. ఇండియన్ ఫెడరే షన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రేటర్ వరంగల్ మండి బజార్ లోని ఫెడరేషన్ కార్యాల యం లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయకుమార్, బొట్ల స్వామి దాసు ఆధ్వర్యం లో శనివారం వజ్రోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ముందు గా జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ డాక్టర్ కె విక్రమ్ రావు కు ఘనంగా నివాళు లు అర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ ఐఎఫ్ డబ్ల్యూజే దేశం లోనే తొలి జర్నలిస్టు యూనియన్ 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు.దేశ వ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులు గా ఉన్నారని తెలిపారు.దేశం లోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ లోని జర్నలిస్టుల సంఘాలతో సంబం ధాలు కలిగి జర్నలిస్టు ల సమస్యలపై అంతర్జా తీయ స్థాయి లో కూడా పోరాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు జర్నలిస్టు ల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్రధాన డిమాండ్ల ను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నద న్నారు. అందు లో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలని,జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టు లకు పెన్షన్ పథకం అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాల ని డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్రం లో జర్నలి స్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డు లను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రు లలో పని చేసే విధంగా చర్యలు చేపట్ట లన్నారు. రాష్ట్రం లో సీనియర్ జర్నలిస్టు లకు పెన్షన్ సౌకర్యం కల్పిం చాలన్నారు. గత సంవత్సరంన్నర కాలంగా అక్రిడేషన్లను పొడిగించ డం సరికాదన్నారు.వెంట నే నూతన అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. డిజిట ల్ మీడియా ను కూడా ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ వజ్రోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్, అదుప నర్సింగ్ రావు, కోశాధికారి బానోతు సురేష్, ఉపాధ్యక్షులు దుర్గారావు, వెల్ది రాజేందర్, బావండ్లపల్లి కిరణ్ కుమార్, రాంపల్లి శ్రీనివాస్, స్వామి నాథం, సీనియర్ జర్నలిస్టు సాధిక్ పాషా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక పోరాటలకు నియంతలైన గద్దె దిగాల్సిందే

## ప్రపంచం పరిణామల స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

## సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య

## రామన్నపేటలో ఉత్సాహపూరితంగా జరిగిన సీఐటీయు జిల్లా మహాసభలు



రామన్నపేట అక్షిత ప్రతినిధి కార్మిక వర్గం సంఘటితంగా తిరగబడితే ఎంతటి నియంతలైన గద్దె దిగాల్సిందేనని ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిణామలను చూస్తే అర్థం అవుతుందని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో సీఐటీయు జిల్లా నాలుగో మహాసభలు ఉత్సాహపూరితంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 300మంది 17 మండలాల నుండి వివిధ రంగాల నుండి కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు. పారంభసూచికంగా అరుణపతాకాన్ని జిల్లా అధ్యక్షు డు దాసరి పాండు ఆవిష్కరించాగా నాయకత్వం, ప్రతినిధులు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్. వీరయ్య మాట్లాడుతూ ప్రపంచాన్ని ఆయుధం సంపత్తితో శాసిస్తున్న అమెరికా లో న్యూయార్క్ నగరంలో కార్మికుల పక్షపాతి, జోహ్రాన్ మాందనీ విజయం, ఇటీవల శ్రీలంకలో జరిగిన ఎన్నికల్లో దిస నాయకే విజయం పెట్టుబడి దారులకు చెంపపెట్టు అని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ




నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని దేశాన్ని ఆదాని-అంబానిలకు తాకట్టు పెట్టిందని అన్నారు.న్యూయార్క్, శ్రీలంక స్ఫూర్తితో కార్మిక వర్గం మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలను అన్నారు. అదే విదంగా సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన పనిగంటల పని విధానాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందని బీజేపీ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి కార్మికుల విషయంలో తేడాలేదని అన్నారు. అనంతరం జిల్లా మహాసభలో జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాట కార్యాచారణకు పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గొరిగె సోములు, ఎండీ. పాషా, చిలువేరు రమా కుమారి,దోనూరి నర్సిరెడ్డి,తుర్కపల్లి సురేందర్, బొడ్డుపల్లి వెంకటేశం, సుబ్బూరు సత్యనారాయణ,పైళ్ళ గణపతి రెడ్డి, మాయ కృష్ణ,నకిరేకంటి రాము, ఆడిమూలం నందిశ్వర్,స్వప్న, కోట సంధ్యా రాణి, బండెల బిక్షం, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తి... పరిరక్షించుకుందాం

### ఎల్ఐసి పరిరక్షణకు ఏజెంట్ల కృషి
### సిఐటియు జాతీయ కోశాధికారి కామ్రేడ్ ఎం సాయిబాబు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** దేశ ప్రజల కష్టార్జితంతో నిర్మించబడిన సంస్థ ఎల్ఐసి అని ఆ సంస్థ రక్షణ కోసం ఎల్ఐసి ఏజెంట్లు సైనికుల్లా పనిచేయాలని సిఐటియు జాతీయ కోశాధికారి కామ్రేడ్ ఎం సాయిబాబు పిలుపునిచ్చారు. ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) సౌత్ సెంట్రల్ జోనల్ 6వ మహాసభలు శనివారం నాడు ఖమ్మం నగరంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రారంభమయ్యాయి. ఈ మహాసభను ప్రారంభించిన ముఖ్య అతిదైన సాయిబాబు మాట్లాడుతూ 1956 ముందు దేశంలోని ఉన్న రెండు వందలకు పైగా ప్రైవేట్ కంపెనీలు ప్రజల సొమ్మును దోచుకున్నాయన్నారు .ఆ దోపిడీని నివారించి ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను రద్దుచేసి 1956 లో ఎల్ఐసి ని ఏర్పాటు చేశారని అన్నారు. అప్పటినుండి ప్రజల మెప్పు పొంది 57 లక్షల కోట్ల ఆస్తులతో 30 కోట్ల మంది పాలసీదారులతో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీగా అవతరించిందన్నారు. 99.5% క్లెయిమ్ ల చెల్లింపు రికార్డుతో నమ్మకమైన ఇన్సూరెన్స్ కంపెనీగా ప్రజలకు సేవలు అందిస్తుంది అన్నారు. భారతదేశంలో నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కంపెనీలను రంగంలోకి తెచ్చి ఎల్ఐసి ని ప్రజలకు దూరం చేసే కుట్ర ప్రారంభించారని అన్నారు మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఎల్ఐసి నే కాకుండా బ్యాంకులు రైల్వేలు బొగ్గు రక్షణ విద్యుత్తు మొదలైన అనేక రంగాల్లో కూడా ప్రైవేటు కంపెనీలను ప్రోత్సహించే చర్యలు వేగవంతం చేసిందన్నారు. ఈ చర్యలను అడ్డుకుని ఎల్ఐసి ని కాపాడేందుకు ఎల్ఐసి ఏజెంట్లు సైనికుల్లా పోరాడాలని ఈ పోరాటంలో మిగతా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు కార్మికులను కూడా కలుపుకొని ఐక్య పోరాటాలు నిర్మించాలని సాయిబాబు పిలుపునిచ్చారు.

ఎల్ఐసి అఖిలభారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ సురజిత్ కుమార్ బోస్ కామ్రేడ్ పిజి దిలీప్ మాట్లాడుతూ ఎల్ఐసిని ఐపీఓలో లిస్టింగ్ చేసిన తర్వాత ఎల్ఐసి అభివృద్ధిలో మూల స్తంభం గా ఉన్న ఎల్ఐసి ఏజెంట్లకు నష్టం కలిగించే అనేక ప్రతిపాదనను ముందుకు వచ్చాయన్నారు. గత సంవత్సరం ఏడు శాతం కమిషన్ తగ్గించడం ఇందులో భాగమేలు అన్నారు. అది సరిపోదన్నట్లు రాబోయే కాలంలో కమిషన్ తగ్గించడంతోపాటు ఇతర సౌకర్యాలకు కోత పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఐఆర్డిఏఐ రెండూ కలసి ఎల్ఐసి యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. ఈ చర్యలను తమ యూనియన్ వ్యతిరేకిస్తుందని వీటికి వ్యతిరేకంగా ఎల్ఐసి రక్షణ ఏజెంట్లు హక్కుల సాధన కోసం భవిష్యత్తులో ఎల్ఐసి ఉద్యోగ సంఘాలు ఎల్ఐసి లోని ఇతర ఏజెంట్ సంఘాలను కలుపుకుని ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటాలలో ఏజెంట్లు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభ సూచికంగా యూనియన్ జెండాను ఎల్ఐసి ఎఒఐ జోనల్ అధ్యక్షులు ఎల్ మంజునాథ్ ఆవిష్కరించారు. మహాసభను ఉద్దేశించి నగరంలోని ప్రముఖ వైద్యులు మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్ అయిన డాక్టర్ సి.బారవి యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పిఎల్ నరసింహారావు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు జి తిరుపతయ్య ఖమ్మం ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బాలాజీ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాళ్లూరు శ్రీనివాసరావు తన్నీరు కుమార్ ఖమ్మం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు పి ప్రసాద్ టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

### రోడ్డెక్కిన మామిడిపల్లి గ్రామస్తులు



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లోని మాక్లూర్ మండలంలో గల మామిడిపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు శనివారం రోజున ఆర్మూర్ నుండి నిజాంబాద్ వెళ్లే రోడ్డుపై బైఠాయించి రస్తారోకో, ఆందోళన నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు డిమాండ్ చేశారు. అసంపూర్తిగా పనులు వదిలివేయడంతో నిత్యం వేలాది వాహనాలు రైల్వే ఓవర్ బ్రిడ్జి పైనుండి రాకపోకలు కొనసాగుతుండగా విపరీతమైన దుమ్ము, దూళి తమ ఇళ్లలోకి వస్తుందని, పిల్లలు, తమ కుటుంబ సభ్యులు వాహనాల రాకపోకల దుమ్ము దులికి అనారోగ్యానికి గురవుతున్నారని, అంతే కాకుండా తమ గ్రామస్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయని మామిడిపల్లి గ్రామస్తులు ఆరోపించారు. గతంలోనే ఈ సమస్యను పరిష్కరించి తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని విన్నవించినప్పటికీ, పాలకులు గాని, అది కారులు గాని, కాంట్రాక్టర్లు పట్టించుకోకపోవడం వల్ల తాము నానా ఇబ్బందులకు పాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆగ్రామ్ వ్యక్తం చేసిన గ్రామస్తులు, పాలకుల, అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆర్మూర్ వెళ్లే%జ%ప్రధాన రహదారిపై రాస్తారోకో గ్రామస్తులు నిర్వహించారు. కలెక్టర్ స్వయంగా వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని గ్రామస్తులు పట్టుపట్టారు. చివరికి చేసేదేమీ లేక స్థానిక రాజశేఖర్ రాస్తారోకో చేస్తున్న సంఘటన స్థలికి చేరుకొని, రాస్తారోకో విరమించాలని, సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని, ఎన్నో వాహనాలు, అసలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని, రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులకు ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి సముదాయించారు. దీంతో ఎస్ఐ రాజశేఖర్ హామీ మేరకు గ్రామస్తులు ఆందోళన విరమించారు. సుమారు గంటసేపు రోడ్డుపై బైఠాయించి గ్రామస్తులు రాస్తారోకో చేయడం వల్ల, ఇరువైపులా భారీ వాహనాలు నిలిచిపోయాయి. ఎస్సై కోరిక మేరకు రాస్తారోకో విరమించడంతో, స్థానిక ఎస్సై రాజశేఖర్ రెడ్డి తోపాటు, పోలీసులు సైతం నిలిచిపోయిన వాహనాలు వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మామిడిపల్లి గ్రామస్తులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుమ్మల యుగంధర్

### లోడిగ వెంకన్న యాదవ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన పలువురు ప్రముఖులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం స్వర్ణభారతి కళ్యాణ మండపంలో సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడిగ వెంకన్న యాదవ్ కుమార్తె రోహిణి-విక్రాంత్ యాదవ్ వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అమావాస్య మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు ఆర్యవైశ్య సంఘం నాయకులు కోదుమూరి మధుసూదన్ రావు పలువురు ఎల్ఐసి ఏజెంట్లు మైనర్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నజీర్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సియం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ల ఆదేశాలతో సత్తుపల్లి పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, బాణాసంచా కాల్చి ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుక సంబరాలు నిర్వహించారు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత ధనరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని జాంబాబ్ చౌరస్తాలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు నాగేష్ ఆధ్వర్యంలో నాయకులు కేకు కట్ చేసి ముఖ్యమంత్రి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# కాంగ్రెస్ నాయకుల ఇళ్ళు ముట్టడిస్తాము

### జీవో కాగితాలు కాల్చివేత



**కొడంగల్,అక్షిత ప్రతినిధి:** కెడిపి జెఏసి ఆధ్వర్యంలో శనివారం కొడంగల్ అంబేద్కర్ కూడలిలలో మెడికల్ కాలేజీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల భవనాలు హకీంపేట్, పోలేపల్లికి తరలించినట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ కాగితాలను కాల్చివేశారు. అనంతరం వారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, మాట్లాడుతూ కెడిపి జెఏసి ఆధ్వర్యంలో జరుగు తున్న కొడంగల్ అభివృద్ధి పోరాటం లో స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు గళం విప్పాలని అన్నారు. మెడికల్ కాలేజీ, గురుకుల భవనాలు నిర్మాణం కొరకు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించి మధ్యలో ఆపి హకీంపేట్, పోలేపల్లికి తరిలిస్తుంటే స్థానిక కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.తమ ఆర్థిక స్వలాభాలకోసం, అభివృద్ధి కి కృషి చేయలేని కాంగ్రెస్ నాయకుల ఇళ్ళు ముట్టడిస్తామని హెచ్చరి ంచారు. తాము అభివృద్ధి కి అడ్డుకాదనీ, కొడంగల్ లో జరగాల్సిన అభివృద్ధి మారు మూల ప్రాంతాలకు తరలిస్తుంటే చూస్తూ ఊరుకోమని, రేపు రేపు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. ఈకార్యక్రమంలో కెడిపి జెఏసి కో-కన్వీనర్లు గంటి సురేష్ కుమార్, ఎర్రన్ పల్లి శ్రీనివాస్, యు.రమేష్ బాబు, భీమరాజు, డా”నవాజ్, పవన్ లాహోటి, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు

# నేడు సూర్యాపేటకు కోదండరాం

### సదస్సులో పాల్గొంటారని వెల్లడించిన టిజెఎస్ వర్గాలు



**సూర్యాపేట,అక్షిత బ్యూరో:** తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండరాం ఆదివారం సూర్యాపేటకు రానున్నారని,పట్టణంలోని తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న “సామాజిక తెలంగాణ బీసీ రిజర్వేషన్లు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం” అనే అంశంపై ప్రసంగిస్తారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సామాజిక తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ జన సమితి ఆవైపుగా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మిస్తున్నదన్నారు. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్లు సామూహిక తెలంగాణకు ఒక అడుగులా ఉంటాయని,ఆ రిజర్వేషన్ సాధన కొరకు ఇప్పటికే వివిధ రూపాల్లో ఉద్యమాల్లో పాల్గొంటున్న తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ చంద్రకుమార్,పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొ.విశ్వేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తదితరులు ప్రసంగించనునట్లు వెల్లడించారు. ఈ సదస్సుకు జిల్లాలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అర్హులకు సంక్షేమం అందాలి

### వరంగల్ కలెక్టర్




**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ , డి ఆర్ డి ఓ, క్రీడల, సంక్షేమ శాఖలు, శాఖల అధికారులతో సమన్వయ సమా వేశం నిర్వహించారు ఈ సమావేశంలో కలెక్టర్ మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ , శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు, గర్భిణులకు బాలింతలకు అందుతున్న సేవలు, మిషన్ వాత్సల్య, శిశు సంరక్షణ కేంద్రాలు, బాల్యవివాహాల నిర్మూలన, పోషన్ అభియాన్, బేటి బచావో బేటి పడావో, చైల్డ్ హెల్ప్ లైన్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవసేవలు వంటి కార్యక్రమాలు అమలును కలెక్టర్ సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.

అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని, మొదటి ప్రాధాన్యత తీసుకున్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు.బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద 2025 - 26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో గీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ, శిశు సంక్షేమ, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలను 20 పాఠశాలల్లో నిర్వహించాలని, వాటి నిర్వహణకు అవసరమగు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాల న్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వంద మంది కేజీబీవీ విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. బాల, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న 100 గ్రామాల్లో నిష్పత్తి సూచించే బోర్డులను గ్రామపంచాయతీలలో ప్రదర్శించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అడ్వెంచర్ ఆక్టివిటీస్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులను పాకాల, బటర్ఫ్లై పార్కు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ, ఇంఛార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా బిసి, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత, జిల్లా క్రీడల అధికారి అనిల్ భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సౌజన్య సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్ల్యు సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గురుకులాల జోనల్ క్రీడా పోటీలు

### క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన విద్యార్థులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి** రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 జోనల్ క్రీడా పోటీలు శనివారం రోజున కోలాహలంగా ముగిసాయి. చివరి రోజు క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాయపర్తి పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత తో పాటు వరంగల్ హనుమకొండ జిల్లాలకు చెందిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ బహుమతులను ప్రధానం చేశారు. అండర్ 14 అథ్లెటిక్స్ ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ తొర్రూర్ సంకీర్తన, అండర్17 చందన శ్రీ మడికొండ , అండర్ 19 అశ్విని మహబూబాబాద్ 2 గెలుపొందారు. అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ లో అండర్ 14 తొర్రూర్, అండర్ 17 మడికొండ, అండర్ 19 మడికొండ పాఠశాలలు నిలిచాయి. గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 రాయపర్తి, అండర్ 17 పరకాల అండర్ 19 రాయపర్తి గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచారు. గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా అండర్ 17 మడికొండ అండర్ 19 రాయపర్తి పాఠశాలలు విజేతలుగా నిలిచారు. అథ్లెటిక్ అండ్ గేమ్స్ అండర్ 14,17 అండ్ 19 ఓరల్ ఛాంపియన్షిప్ రాయపర్తి గెలుపొందింది. కోకో కబడ్డీ చెస్ క్యారమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరితా మాట్లాడుతూ ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఎంతో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాల నుండి 1190 మంది విద్యార్థులు పాల్గొన్నారు తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఎంతో గొప్పగా క్రీడలను ఆడాలని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

### సెయింట్ మేరీస్‌లో ముగిసిన ఎక్స్పో



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** ప్రజ్ఞాపూర్ లోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ లో సిల్వర్ జూబ్లీ సందర్భంగా ఆరవ తేదీన ప్రారంభమైన అన్ని సబ్జెక్టుల ఎక్స్పో ముగింపు సందర్భంగా సెయింట్ మేరీస్ పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి మాట్లాడుతూ 2001 సంవత్సరంలో గ్రామీణ ప్రాంతంలో 267 మంది విద్యార్థులతో ప్రారంభించి నేడు 2700 మంది విద్యార్థులతో పాఠశాల కొనసాగుతుందని విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు అనుగుణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలలో ప్రతిభా చాటడానికి పాఠశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులకు సులభంగా విద్యను అందించడం కోసం పాఠశాలలో డిజిటల్, విద్యా విధానంతోపాటు కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ టింకరింగ్ లాబ్ ప్రవేశపెట్టడం జరిగిందని విద్యార్థులకు జాతీయ భావాన్ని క్రమశిక్షణను పెద్దలపట్ల గౌరవం అలవర్చు కోవడం కోసం ఎన్సిసి ఏర్పాటు చేయడం జరిగిందని, విశాలమైన మైదానంలో ఆడుకోవడానికి అన్ని విధాల ఆట వస్తువులు, సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఈ ఎక్స్పో లో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం తో, బ్లడ్ డొనేషన్, జనరల్ చెకప్, ఐ క్యాంప్, డెంటల్ క్యాంప్ విశేషం స్పందన వచ్చిందని ఎక్స్పో ప్రారంభం నుండి 11000 మంది తల్లిదండ్రులు, 25 ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, మిత్రులు శ్రేయోభిలాషులు మీడియా మిత్రులు సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి ఉపాధ్యాయులను అభినందించడం ఎంతో సంతోషం కలిగించింది అన్నారు. మూడు రోజులుగా నిర్వహించిన ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులకు వివిధ పాఠశాల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు